బీసీల హక్కుల సాధనకు ఉద్యమాలు చేపట్టాలి



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖిమ్మం

గురువారం 12 నవంబర్ 2026 పేజీలు : 8

సన్న బియ్యం పేరుతో ధరల దోపిడీ!!

ఎమ్మార్పీని మించి వసూళ్లు చేస్తున్నారంటూ వినియోగదారుల ఆగ్రహం

దొడ్డి బియ్యాన్నే సన్న బియ్యంగా మార్చి అమ్ముతున్నారనే ఆరోపణలు

ప్రభుత్వ హెచ్చరికలు బేఖాతర్..

తిరుమలాయపాలెంలో అధికారుల పర్యవేక్షణ ఉందా.!!

తిరుమలాయపాలెం, నవంబర్ 11(ప్రజాజ్యోతి):

సామాన్యుడి నిత్యావసరమైన బియ్యం ధరలు ప్రజలకు భారంగా మారుతున్నాయి. ముఖ్యంగా సన్న బియ్యం కొనుగోలు చేయాలంటే సామాన్యులు ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. - మిగతా2లో



తొలి విడత పూర్తి.. రెండో విడతకు శ్రీకారం!





రెండో విడత ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ చేసిన తుంబూరి దయాకర్ రెడ్డి

తొలి విడతలో 20 ఇళ్ల నిర్మాణాలు పూర్తి

తిరుమలాయపాలెం,ప్రజా జ్యోతి, నవంబరు 11:

తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయి. రెండో విడతలో మంజూరైన ఇంటి నిర్మాణానికి బుధవారం - మిగతా2లో



ప్రజా జ్యోతి కథనానికి అధికారుల ఉరుకులు!

వార్తా ప్రభావంతో సుబ్లేడు--హస్నాబాద్ వంతెన వద్ద పనుల ప్రారంభం

ప్రజా సమస్యను వెలుగులోకి తెచ్చిన పత్రికపై స్థానికుల ప్రశంసల జల్లు

మిగిలిన వంతెనల పనులపైనా ఇదే తరహా స్పందన రావాలని ప్రజల ఆకాంక్ష


ప్రజాజ్యోతి

మూడు వంతెనలు.. ప్రయాణికులకు ముప్పుతిప్పలు!

బాల్ బాడ్మింటన్ 71వ జూనియర్ రాష్ట్రస్థాయి ఎంపికలు

బాల్ బ్యాడ్మింటన్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు

బోనకల్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి): ఈనెల 15న బాల్ బ్యాడ్మింటన్ 71వ జూనియర్ రాస్థాయి పోటీలకు జూనియర్ అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ ఎంపికలు బాల బాలికల విభాగంలో నిర్వహించబడనున్నట్లు బాల్ బ్యాడ్మింటన్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఎంపికలు శాంతి స్నేహ యూత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం నందు నిర్వహించబడును. ఎంపిక కాబడిన క్రీడాకారులు ఈనెల 22, 23, 24 తేదీలలో హనుమకొండ జిల్లా కమలా పూర్ నందు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు. క్రీడాకారులు జనవరి 2 2007 తేదీలలో పుట్టిన వారై ఉండాలి. పాల్గొన దలచిన క్రీడాకారులు వయసు ధ్రువీకరణ పత్రం తీసుకొని రావలెను. ఈ విషయాన్ని జిల్లా అసోసియేషన్ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు, అధ్యక్షులు వి సురేష్, వి నాగేశ్వరరావు, నిర్వాహకులు జాతీయ క్రీడాకారులు బి ఉపేంద్ర, బి గోపి, బి రమేష్, సిహెచ్ జగదీష్, టి ఉపేంద్ర, అమరేష్ లింగయ్య తెలియజేశారు.

15వ బెటాలియన్‌లో డి ఐ జి తనిఖీలు



సత్తుపల్లి నవంబర్11(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 15వ ప్రత్యేక పోలీసు పట్టాలము లో వార్షిక తనిఖీలో భాగంగా పి. మురళీకృష్ణ, డీఐజీ, టి జి ఎస్ పి బెటాలియన్స్ పటాలమును బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా 15వ బెటాలియన్ కమాండెంట్ ఎన్. పెద్దబాబు డీఐజీ కి పుష్పగుచ్ఛం (బొకే) అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. అదేవిధంగా పటాలపు అదనపు కమాండెంట్ ఏ. అంజయ్య , సహాయ దళాధిపతులు శ్రీ బి. వేణుగోపాలరెడ్డి, బి. వినాయకరావు గార్లు డీఐజీని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన బెటాలియన్ ప్రధాన కార్యాలయంలోని పరిపాలనా విభాగాన్ని, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగాన్ని, బెటాలియన్‌లోని ఇతర వివిధ విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిపాలనా వ్యవహారాలు, కార్యాలయ రికార్డుల నిర్వహణ, వాహనాల స్థితిగతులు, వాటి నిర్వహణ మరియు ఆయా విభాగాల పనితీరును పరిశీలించారు. బెటాలియన్‌లోని అన్ని విభాగాలు సమర్థవంతంగా పనిచేస్తూ, విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావం మరియు బాధ్యతాయుతమైన పనితీరును కనబరచాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా పోలీస్ శాఖ నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా అన్ని విభాగాలను నిరంతరం అభివృద్ధి చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా పనిచేయాలని సూచించారు.ఈ వార్షిక తనిఖీ కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్, అదనపు కమాండెంట్, సహాయ దళాధిపతులు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

నిర్వహించిన బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్

బోనకల్, నవంబర్ 11(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లిగంనేని నళిని శ్రీ అధ్యక్షత వహించారు. ముందుగా కళలశాల సిబ్బంది అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నళిని శ్రీ మాట్లాడుతూ... మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశ విద్యా రంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన మహనీయులని కొనియాడారు. స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యావ్యవస్థ పటిష్టతకు పునాదులు వేశారని తెలిపారు. విద్య అనేది కేవలం ఉద్యోగ సాధనకే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, సమాజ అభివృద్ధికి, దేశ పురోగతికి దోహదపడే శక్తివంతమైన సాధనమని



పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీయన్ ఎ.మోహన్, అధ్యాపకులు జోసఫాన్ బాబు, లక్ష్మీకాంతం , పద్మావతి , రామకృష్ణ , రమేష్ , రాజేంద్ర , ప్రియ కుమార్ రెడ్డి , మురళీకృష్ణ , యశోద , శాంతి ప్రియ , యు డి సి మదర్ సాహెబ్ , జశ్వంత్ , బుజ్జమ్మ , అరుణ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు .

బీసీల హక్కుల సాధనకు ఉద్యమాలు చేపట్టాలి

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి

ఈ నెల 13న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా 2వ మహాసభను చేయండి

బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు మేకల శ్రీనివాసరావు



బోనకల్, నవంబర్ 11 (ప్రజా జ్యోతి): దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న బీసీ సామాజిక వర్గం తరతరాలుగా సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబాటుకు గురవుతోందని బీసీ హక్కుల సాధన సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మేకల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీసీ హెచ్ఎస్ఎస్ మండల కమిటీ సమావేశం కొంగర భాస్కరరావు అధ్యక్షతన జరిగింది . ఈ సందర్భంగా మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ... జనాభాలో అధిక వాటా ఉన్నప్పటికీ విద్య, ఉద్యోగాలు, ఉపాధి, రాజకీయ అధికారంలో తగిన ప్రాతినిధ్యం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల వాస్తవ జనాభా లెక్కలు తేల్చేందుకు సమగ్ర కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ వృత్తిదారులు సంప్రదాయ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నప్పటికీ పెట్టుబడిదారీ విధానం విస్తరణతో వృత్తులు సంక్షోభంలో పడి జీవనోపాధి కోల్పోతున్నారని పేర్కొన్నారు. అత్యంత వెనుకబడిన కులాలు, సంచార జాతులకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు అందుబాటులో లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వృత్తిదారుల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టి ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. 2027లో జరిగే దేశ జనగణనలో ప్రతి బీసీ కులానికి ప్రత్యేక యూనిక్ కోడ్ కేటాయించి కులగణన చేపట్టాలని, బీసీ జనాభా ప్రాతిపదికన చట్టసభలు, విద్య, ఉద్యోగాలు, ఆర్థిక రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్రిమీలేయర్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు అర్హులైన బీసీలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు. బీసీల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని, ఇందులో భాగంగా ఈ నెల 13న శుక్రవారం ఉదయం 10 గంటలకు ఖమ్మంలోని ఎంబీ గార్డెన్స్‌లో నిర్వహించనున్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా రెండో మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల రామారావు, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి ఆకెన పవన్, బీసీ నాయకులు గొల్లపల్లి కృష్ణారావు, పి విద్యాసాగర్, వంగాల హనుమంతరావు, తోట నాగరాజు, జక్కుల గోపి, శ్రీ బ్రహ్మం, నాగులు మీరా, బంగారం నరేంద్ర, మరీదు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గొప్ప విద్యావేత్త, భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్

ఆశయాలను ప్రతి ఒక్కరూ పుణికి పుచ్చుకోవాలి







కాంగ్రెస్ సిటీ మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి భారతరత్న అబ్దుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు సందర్భంగా? తనికెళ్ళ మైనార్టీ స్కూల్,శాంతినగర్ ప్రభుత్వ పాఠశాలలో 325 మంది విద్యార్థులకు ఉచితంగా పెన్నులు, పుస్తకాల పంపిణీ,విద్యతోనే సమాజ వికాసం, పేదరిక నిర్మూలన సాధ్యం: భద్రాద్రి కొత్తగూడెం ఇంచార్జ్ అబ్బాస్ బేగ్ భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి (జాతీయ విద్యా దినోత్సవం) ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ సిటీ మైనార్టీ అధ్యక్షులు మరియు భద్రాద్రి కొత్తగూడెం ఇంచార్జ్ అబ్బాస్ బేగ్ నేతృత్వంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తనికెళ్ళ మైనార్టీ స్కూల్,గవర్నమెంట్ శాంతినగర్ ప్రైమరీ పాఠశాలలోని సుమారు 325 మంది విద్యార్థులకు ఉచితంగా పెన్నులు, నోట్ పుస్తకాలు మరియు విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ సిటీ మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్ బేగ్ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.?ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను ఉద్దేశించి అబ్బాస్ బేగ్ మాట్లాడుతూ భారతదేశ విద్యా వ్యవస్థకు బలమైన పునాదులు వేసిన మహానాయకుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్.దేశంలో ఐఐటీలు,యుజిసి ,సాహిత్య అకాడమీ వంటి గొప్ప విద్యా, పరిశోధనా సంస్థల ఏర్పాటులో ఆయన పాత్ర మరవలేనిది. విద్య అనేది కేవలం ఉద్యోగం సంపాదించడానికి మాత్రమే కాక,నైతిక విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడానికి ఉపయోగపడాలని ఆయన బలంగా నమ్మారు. దేశ సమగ్రత, లౌకికవాదం విద్యా వికాసానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం" అని కొనియాడారు.?అలాగే నేటి తరం విద్యార్థులు అబ్దుల్ కలాం ఆజాద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. పేద,ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కాంగ్రెస్ పార్టీ యొక్క ముఖ్య లక్ష్యమని,ప్రతి ఒక్కరూ చదువుకుని సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలనే ఉద్దేశంతోనే ఈ చిన్న సేవా కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన తెలిపారు.భవిష్యత్తులో కూడా విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,మైనార్టీ సెల్ ప్రతినిధులు,విద్యార్థుల తల్లిదండ్రులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు విద్యార్థులకు అవసరమైన సామాగ్రి అందించిన అబ్బాస్ బేగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సైయద్ మహమూద్, సైయద్ ఫరీద్ ఖాద్రీ, మహమ్మద్ అస్గర్ మహమ్మద్ షేరు, ముజీబ్ షేఖ్,షమీ బాగ్ తదితరులు పాల్గొన్నారు.

జల్లేపల్లిలో కల్వరి స్వరం మందిరం ప్రారంభం

ప్రారంభించిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి



తిరుమలాయపాలెం,ప్రజా జ్యోతి నవంబరు 11 : తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన కల్వరి స్వరం మినిస్ట్రీస్ ప్రార్థనా మందిరాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మందిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మందిర నిర్వాహకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆయనకు పూలబొకేలు అందించి, శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దయాకర్ రెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రార్థనా మందిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖ పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గ్రామ ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, గ్రామాభివృద్ధి కోసం ప్రార్థించా రు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ నూతన ప్రార్థనా మందిరాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మండలంలో గతంలోనూ పలు చర్చిల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నా నని, అయితే ఇంత విశాలమైన మందిరాన్ని చూడటం ఆనందంగా ఉందని తెలిపారు. మండలంలోనే ఇది అతిపెద్ద ప్రార్థనా మంది రంగా తనకు కనిపిస్తోందని పేర్కొంటూ, మందిర నిర్మాణానికి కృషి చేసిన వ్యవస్థాపకురాలు పాస్టరమ్మ వసంతమ్మను అభినందించారు. మందిర నిర్మాణానికి స్థలం అందించిన పొట్ల రమేష్‌ను తుంబూరి దయాకర్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మందిర వ్యవస్థాపకురాలు పాస్టరమ్మ వసంతమ్మ మాట్లాడుతూ ప్రార్థనా మందిర నిర్మాణం కోసం ఎంతో శ్రమించానని తెలిపారు. ప్రతి దశలోనూ ప్రభువు తనకు తోడుగా నిలిచి, అనేక విధాలుగా సహాయం అందించారని పేర్కొన్నారు. అందరి సహకారంతో ఇంతటి విశాలమైన మందిర నిర్మాణం పూర్తయిందని ఆనందం వ్యక్తం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల అశోక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొట్ల కిరణ్ కుమార్, పాస్టర్లు రమేష్, జాన్, వసంతమ్మ, జయప్రకాష్, కళ్యాణి, సుదర్శనం, ఎం. కిరణ్ కుమార్, బ్రదర్ జాన్ కొలవెంటి, స్థానిక సర్పంచులు చీమల నాయక్, రమేష్, రవి, గ్రామ కాంగ్రెస్ నాయకులు రమేష్, ఉపేందర్, రాములు, వీరన్న, నరసయ్య, యుగంధర్, నాగేందర్, వేణు, సంఘ సభ్యులు పద్మ, శైలజ, వెంకన్న పాల్గొన్నారు.

ప్రజా జ్యోతి కథనానికి అధికారుల ఉరుకులు!



తిరుమలాయపాలెం,ప్రజా జ్యోతి నవంబర్ 11: ప్రజా సమస్యలపై అక్షరమే ఆయుధంగా.. ప్రజల గొంతుకగా నిలిచిన ప్రజా జ్యోతి మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది.మూడు వంతెనలు.. ప్రయాణికులకు ముప్పుతిప్పలు! నిర్మాణాల జాప్యంతో రహదారులపై నరకం అనే వంతెన నిర్మాణ పనులతో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను వెలుగులోకి తీసుకొస్తూ ప్రచురించిన కథనానికి అధికార యంత్రాంగం స్పందించింది. ఫలితంగా సుబ్లేడు--హస్నాబాద్ మధ్య ఉన్న వంతెన వద్ద పనులు ప్రారంభమయ్యాయి. మహబూబాబాద్--సుబ్లేడు--పాలేరు మార్గంలో రెండు వంతెనలు, కాకరవాయి--ఖమ్మం మార్గంలో మరో వంతెన అసంపూర్తిగా ఉండటంతో నిత్యం వందలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో రాకపోకలు సాగిస్తున్న వాహనదారుల కష్టాలను ప్రజా జ్యోతి తన కథనం ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. ప్రజా జ్యోతిలో కథనం ప్రచురితమైన అనంతరం సుబ్లేడు--హస్నాబాద్ మధ్య వంతెన వద్ద పనులు ప్రారంభించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. వంతెన సమీపంలో మట్టి పోయడం, రహదారిని చదును చేయడం వంటి పనులను యంత్రాలు, ట్రాక్టర్ల సహాయంతో చేపట్టారు. దీంతో ఇన్నాళ్లూ తమ ఇబ్బందులను పట్టించుకునేవారు లేరని ఆవేదన వ్యక్తం చేసిన ప్రయాణికుల్లో కొత్త ఆశలు చిగురించాయి. అధికారుల దృష్టికి చేరని సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా, వాటి పరిష్కారానికి దోహదపడేలా కథనాలు ప్రచురిస్తున్న ప్రజా జ్యోతిపై స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలను ప్రచురిస్తే ఫలితం ఉంటుందనే నమ్మకాన్ని ఈ పరిణామం మరింత బలపరిచిందని అంటున్నారు. ప్రజల కష్టాలను అక్షరాల్లో ఆవిష్కరించి సంబంధిత అధికారులను స్పందించేలా చేయడంలో పత్రిక పోషిస్తున్న పాత్రను అభినందిస్తున్నారు.

అయితే సుబ్లేడు--హస్నాబాద్ వంతెన వద్ద పనులు ప్రారంభం కావడం తొలి అడుగు మాత్రమేనని, మిగిలిన రెండు వంతెనల పనులను కూడా వెంటనే చేపట్టి పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రారంభమైన పనులు మధ్యలో ఆగిపోకుండా పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

సస్పెన్షన్ లో రిటైర్మెంట్...

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన 1996 బ్యాచ్ సీనియర్ ఐపీఎస్ అధికారి, అడిషనల్ డీజీపీ ఎన్. సంజయ్‌కు రాష్ట్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. నిధుల దుర్వినియోగం, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయన సస్పెన్షన్‌ను మరోసారి పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన వయోపరిమితి ప్రకారం పదవీ విరమణ పొందే 2027 మార్చి 31వ తేదీ వరకు లేదా ఆయనపై ఉన్న క్రిమినల్ విచారణ పూర్తయ్యే వరకు ఏది ముందైతే అది సస్పెన్షన్ వేటు కొనసాగుతుందని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ అధికారిక జీవో జారీ చేశారు.గత ప్రభుత్వ హయాంలో ఏపీ సీఐడీ అడిషనల్ డీజీపీగా, అలాగే విపత్తు నిర్వహణ-అగ్నిమాపక సేవల శాఖ డీజీగా పనిచేసిన సమయంలో సంజయ్ భారీగా నిధుల మళ్లింపునకు పాల్పడ్డారని అభియోగాలు నమోదు అయ్యాయి.

విద్యతోనే వెలుగులు.

గ్లోబల్ రెయిన్ బో స్కూల్స్ , జేవీఆర్ కళాశాల కరస్పాండెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి

పాలేరు ఆర్.సీ నవంబర్11 ప్రజా జ్యోతి భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ సహాబ్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవాన్ని కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ బో స్కూల్స్ , జేవీఆర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి అయిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ విద్య అందాలనేది అబుల్ కలాం ఆజాద్ బలమైన ఆశయమన్నారు. నేడు మనం చూస్తున్న 'విద్యా హక్కు చట్టం కి ఆ రోజే ఆయన పునాది వేశారు. దేశ సాంకేతిక, ఉన్నత విద్యాభివృద్ధికి మూలస్తంభాలైన ఐఐటీల, యూజీసీ వంటి సంస్థలు ఆయన దూరదృష్టి ఫలితమేన్నారు. బాలికల విద్య కోసం ప్రత్యేక నిధులు, ప్రణాళికలు కేటాయించారు. మతభేదాలు లేకుండా అందరూ కలిసి చదువుకున్నప్పుడే దేశం ప్రగతి పథంలో నడుస్తుందని నమ్మిన గొప్ప దేశభక్తుడు అన్నారు. నవంబర్ 11న



ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని, విద్యా రంగంలో ఆయన అందించిన అమూల్యమైన సేవలను గుర్తుచేసుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత.విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్ చార్జిలు పాపారావు, నాజియా అకడమిక్ ఇన్ చార్జి మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్, విద్యార్థుల పాల్గొన్నారు.

తొలి విడత పూర్తి..
రెండో విడతకు శ్రీకారం!

-మొదటిపేజీ తరువాయి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి భూమిపూజ చేశారు. కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణం పూర్తిచేసుకునే బాధ్యత లబ్ధిదారులదైతే, నిర్మాణానికి సంబంధించిన బిల్లులు అంతే వేగంగా మంజూరయ్యేలా చూడాల్సిన బాధ్యత తమదని హామీ ఇచ్చారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ఇప్పటికే జరిగిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జల్లేపల్లి గ్రామంలో గాదరి వెంకన్న, లత దంపతుల ఇందిరమ్మ ఇంటి స్లాబ్ నిర్మాణ కార్యక్రమం కూడా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొట్ల కిరణ్ కుమార్ మాట్లాడుతూ తొలి విడతలో గ్రామానికి మంజూరైన 20 ఇందిరమ్మ ఇళ్లలో ఇది చివరి స్లాబ్ నిర్మాణమని తెలిపారు. దీంతో తొలి విడతలో మంజూరైన 20 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని వెల్లడించారు. రెండో విడతలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలు కూడా త్వరితగతిన పూర్తయ్యేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొప్పుల అశోక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పొట్ల కిరణ్ కుమార్, సర్పంచులు అన్నపర్తి రవి, చీమల నాయక్, రమేష్, పంచాయతీ వార్డు సభ్యులు తేజావత్ ఉపేందర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు వీరన్న, రమేష్, వేణు, అరవింద్, వెంకటేశ్వర్లు, రామారావు, చిన్నారి, వెంకన్న, లత, మణి, దుర్గ, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం స్ఫూర్తిదాయకం
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం స్ఫూర్తిదాయకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడూతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. ఆజాద్ విద్యా రంగానికి చేసిన సేవలు, ఆయన ఆలోచనలు, పోరాట పటిమ ప్రతీ ఒక్కరికీ ఆదర్శనీయమని కొనియాడారు.భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆజాద్, స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యా వ్యవస్థకు బలమైన పునాదులు వేశారన్నారు. ఐఐటీ, ఐఐఎస్సీ, యూజీసీ, సాహిత్య అకాడమీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల ఏర్పాటులో అబుల్ కలాం ఆజాద్ పాత్ర మరవరానిదని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు, సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆజాద్ అన్నారని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. రామ్మూర్తి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. పురందర్, జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని అబుల్ కలాం ఆజాద్‌కి నివాళులర్పించారు.

మండల స్థాయి సమీక్ష సమావేశం.



కారేపల్లి,నవంబర్11,ప్రజా జ్యోతి : సింగరేణి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం మండల ప్రత్యేక అధికారి ఎ.ప్రమీల, ఆధ్వర్యంలో ఎంపీడీవో బి.పద్మ,తహసీల్దార్ ఓ.వెంకటేశ్వర్లు అధ్యక్షతన వివిధ శాఖల పనితీరు,అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్ష చేపట్టారు.మండలంలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు,గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు,ప్రజలకు అందుతున్న సేవలపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అన్నారు .ఈ సమావేశంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు,స్థానిక సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కొరకే వినియోగదారుల పరిష్కార వేదిక.



కారేపల్లి, నవంబర్ 11, ప్రజాజ్యోతి : సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు విద్యుత్ సబ్ స్టేషన్ ప్రాంగణంలో బుధవారం తిమ్మారావుపేట సబ్ డివిజన్, వైరా డివిజన్, ఖమ్మం సర్కిల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి వచ్చిన విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, గృహ జ్యోతి పెండింగ్ బిల్లులు, రహదారులపై ఉన్న విద్యుత్ స్తంభాలు,విద్యుత్ బిల్లుల్లో తలెత్తుతున్న సమస్యలు, మీటర్ల పనితీరు, కొత్త విద్యుత్ సర్వీసు కనెక్షన్లు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, ఇతర విద్యుత్ సేవలకు సంబంధించిన సమస్యలపై వినతులు సమర్పించారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సభ్యులు అడిగి తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు ఈ.కార్యక్రమంలో కె.మాధవరావు (చైర్మన్ అండ్ మెంబర్ టెక్నికల్), ఎస్.సత్యనారాయణ (ఫైనాన్స్ సభ్యుడు), ఎం.రామారావు (ఇండిపెండెంట్ సభ్యుడు) అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ సాయన్న, ఏన్కూర్, తిమ్మారావుపేట అసిస్టెంట్ ఇంజనీర్ ఉమాకాంత్, చీమలపాడు అసిస్టెంట్ ఇంజనీర్ వెంకన్న, కారేపల్లి అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీశైలం, సబ్ ఇంజనీర్లు ప్రీతి, సాయి శ్రీ, నాలుగు సెక్షన్లో విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్ శాఖ జిల్లా, మండల స్థాయి అధికారులు, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు.

కారేపల్లి, నవంబర్ 11, ప్రజా జ్యోతి : దేశ ప్రథమ విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను బుధవారం కారేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఆజాద్ చిత్రపటానికి ఐసిడిఎస్ పిడి,మండల స్పెషల్ ఆఫీసర్ ఏ. ప్రమీల పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా సుమారు 11 సంవత్సరాలు పనిచేసిన ఆజాద్ మౌలానా ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు, ఆయన ప్రతి బాలిక చదువుకోవాలని నినాదంతో బాలిక విద్యా విధానాలను ప్రవేశపెట్టారు. దేశంలో 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు నిర్బంధ ఉచిత విద్యను అమలు చేసిన ఘనత ఆయనకే దక్కింది అని ఆమె కొని ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి. పద్మ, ఐసిడిఎస్ సిడిపిఓ కే.ఉమా, కార్యాలయ సూపర్డెంట్ ఎం రమేష్, పలువురు పంచాయతీ సర్పంచులు , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



నేలకొండపల్లి, నవంబర్ 11 ప్రజా జ్యోతి : మండలం భైరవునిపల్లి గ్రామంలో మండల ఐయన్టీయుసీ అధ్యక్షులు గోపి ఉపేందర్–నాగలక్ష్మి ల కుమార్తె లు వర్షిణి,హర్షిణి ల నూతన వస్త్రాలంకరణ, కుమారుడు శ్రీ బద్రీనాథ్ పంచెకట్టు వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు....ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు, నెల్లూరి భద్రయ్య,శాఖమూరి రమేష్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు,రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,రాయిగూడెం సర్పంచ్ బోయిన వేణు,భైరవునిపల్లి సర్పంచ్ గుండపనేని లక్ష్మణ్ రావు,మామిడి వెంకన్న,యడవల్లి సైదులు,గండు సైదులు,నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు,సోమనబోయిన సాయి నవీన్,గుండు మహేష్ తదితరులు పాల్గొన్నారు...

మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు గా బ్రహ్మం.



నేలకొండపల్లి, నవంబర్ 11 ప్రజా జ్యోతి: మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు గా నేలకొండపల్లి కి చెందిన గుండా బ్రహ్మం ను నియమించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన సంఘం సమావేశంలో నేలకొండపల్లి కి చెందిన బ్రహ్మం ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన ను సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్రహ్మం. మాట్లాడారు...సంఘం బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు. తన పై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు గుండాల కృష్ణ తో పాటు ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామ స్థాయిలో సంఘం అభ్యున్నతి కోసం పాటుపడుతానని – పేర్కొన్నారు.

ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో అవుట్‌సోర్సింగ్ పోస్టుల నియామకం

ప్రొవిజనల్ మెరిట్ జాబితా విడుదల వాయిదా

వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శంకర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో 60 అవుట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీకి సంబంధించి విడుదల చేసిన ప్రొవిజనల్ మెరిట్ జాబితా ప్రకటన తాత్కాలికంగా వాయిదా పడినట్లు కళాశాల ప్రిన్సిపాల్ అడిషనల్ డి.ఎం.ఈ.డా.టీ.శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు.గత అక్టోబర్ 22న విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం 60 అవుట్‌సోర్సింగ్ పోస్టులకు గాను దరఖాస్తులను ఆహ్వానించగా,ఆశించిన దానికంటే అత్యధిక సంఖ్యలో దరఖాస్తులు అందాయని తెలిపారు. పెద్ద ఎత్తున వచ్చిన ఈ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ సుదీర్ఘంగా సాగుతుండటంతో నిర్ణీత సమయంలో ప్రొవిజనల్ మెరిట్ జాబితాను విడుదల చేయడం సాధ్యపడలేదని ప్రిన్సిపాల్ వివరించారు.వీలైనంత త్వరగా దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పూర్తి చేసి, ప్రొవిజనల్ మెరిట్ జాబితా విడుదల చేసే కొత్త తేదీ వివరాలను ప్రభుత్వ వైద్య కళాశాల అధికారిక వెబ్‌సైట్,ఖమ్మం జిల్లా అధికారిక వెబ్‌సైట్, కళాశాల నోటీసు బోర్డు నందు త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. కావున అభ్యర్థులందరూ ఈ విషయాన్ని గమనించగలరని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రతీ పంచాయతీలో 60 మందికి పైగా కూలీలు రావాలి.

నీటిపారుదల శాఖ పనులకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి.



నేలకొండపల్లి, నవంబర్ 11 ప్రజా జ్యోతి : ప్రతీ పంచాయతీలో రోజు కనీసం 60 మందికి పైగా కూలీలు హాజర య్యేలా చూడాలని నేలకొండపల్లి ఎంపీడీవో యం.యుర్రయ్య ఆదేశించారు. బుధవారం ఎంపీడీవో లు, ఏపీవో లతో పంచాయతీరాజ్ శాఖ కమీషనర్ దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. అనంతరం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడారు...నీటి పారుదల శాఖ కు చెందిన పంట కాలువలు, నీటి కుంటలు, చెరువుల లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు వీబీజీ రాంజీ పథకంలో యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేయాలని సూచించారు. ఉపాధి పథకం పనులలో కూలీల సంఖ్య ను పెంచాలని సూచించారు. పంచాయతీల వారీగా పనులను గుర్తింపు ప్రక్రియ ను చేపట్టాలన్నారు. పథకం యొక్క ఉద్దేశ్యం ను వివరించి కూలీలు అధిక మొత్తంలో హాజరైయ్యేలా చూడాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫెరెన్స్ లో మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, వీబీజీ రాంజీ పథకం ఏపీవో అమ్మాజాన్, ఈసీ శేషగిరిరావు లు పాల్గొన్నారు.

కూరగాయల సంతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...

సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్...



ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి : మండల పరిధిలో ని తల్లంపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కూరగా యల సంతను బుధవారం గ్రామ సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్, ఉప సర్పంచ్ గుడిబోయిన అరవింద్ ల చేతులేదుగా ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరా రాద్దాం గ్రామంలో ఏర్పాటు చేసిన కూరగాయల సంతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ సూచించారు. గ్రామ ప్రజలు నిత్యం కూరగాయల కోసం ఖమ్మం వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దీంతో గ్రామస్థులు వారి కోరిక మేరకు సంత ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సంత తల్లంపాడు తో పాటు చుట్టుపక్క గ్రామాలైన పొన్నెకల్లు, నరసింహ పురం, గోపాలరావుపేట, మునిగేపల్లి, ఎడవల్లి తదితర గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శేఖర్, నవీన్, తిరపయ్య, విజయ్, గోపి, సిపిఎం నాయకులు యామిని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు..

ఖమ్మం టౌన్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ పరిపాలనను మరింత పటిష్టం చేయడం, విధుల నిర్వహణలో పారదర్శకత,జవాబుదారీతనాన్ని పెంపొం దించడమే లక్ష్యంగా వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఖమ్మం టౌన్ ఏసీపీ కార్యాలయాన్ని బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ రికార్డులు, కేసుల వివరాలు,నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, పోలీస్ స్టేషన్ల పనితీరుపై సమీక్షించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేస్తూ, కేవలం కార్యాలయ స్థాయిలోనే కాకుండా క్షేత్రస్థాయిలోనూ పోలీస్ స్టేషన్ వారీగా సమగ్ర సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితి, నేరాల తీరు, పెండింగ్ కేసులు, ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదుల పరిష్కారంపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు.ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు నేర నియంత్రణ, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.అనంతరం ఏసీపీ కార్యాలయ ఆవరణలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని చాటిచెప్పారు.కార్యక్రమంలో ఏసీపీ రమణమూర్తి, ఇన్స్పెక్టర్లు సాధిక్ పాషా, రామకృష్ణ, చిట్టిబాబు,నాగరాజు కరుణాకర్ పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి.



కారేపల్లి, అక్టోబర్ 11, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో గల జామ తోటలో బుధవారం రహస్యంగా పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేసి పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు బ్లూ కోల్ట్స్, పోలీస్ సిబ్బందితో కలిసి స్థానిక ఎస్సై వి. రమేష్ తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో అక్కడ బోడ సంతోష్, లాకవత్ చింటు, మూడు వినోద్, భూక్యా రాజేష్, లాకవత్ రత్నం, మూడు రవి అనే ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకోగా, మిగతా నలుగురు అక్కడికక్కడే పరారయ్యారు. అదుపులోకి తీసుకున్న నిందితుల వద్ద నుంచి ?13,200 నగదు, ఒక ఆటో, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని, మండలంలో జూదం, పేకాట, గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై రమేష్ తెలిపారు.

యాసంగిలో వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య



పాలేరు ఆర్.సీ నవంబర్11 ప్రజా జ్యోతి కూసుమంచి మండలంలోని తురకగూడెం గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం దృష్ట్యా భూగర్భ జలమట్టం తగ్గిపోతుందని, అందువలన యాసంగిలో రైతులు వరి, మొక్కజొన్న వంటి పంటలు వేయవద్దని , తక్కువ నీటిని వినియోగించుకునే పెసర ,మినుము, వేరుశనగ, జొన్న వంటి పంటలను స్వల్పకాలిక పంటలను వేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజేష్ మాట్లాడుతూ భూగర్భ జల మట్టం తగ్గిపోతున్నందున రైతులు పంటలలో మార్పు చేసుకోవాలని సూచించారు, ఉద్యాన అధికారి అపర్ణ మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా అందుబాటులో ఉన్న పథకాలను వివరించారు, రైతులు కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి పంటలు సాగు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఏఈ నవీన్, సర్పంచ్ బుర్ర కృష్ణ , పంచాయతీ కార్యదర్శి , ఏఈఓలు జానీ, రఘు, రవి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఐక్య క్రిస్మస్ వేడుకలకు పోస్టర్ ఆవిష్కరణ

డిసెంబర్ 9న కల్లూరులో క్రిస్మస్ సంబరాలు



కల్లూరు, నవంబర్ 11 : ప్రజా జ్యోతి కల్లూరు లో డిసెంబర్ 9 న నిర్వహించునున్న ఐక్య క్రిస్మస్ వేడుకలకు సంబంధించిన పోస్టర్ ను ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రెవ. పి ఏనోష్ కుమార్ ఆవిష్కరించారు. మండల అధ్యక్షులు డాక్టర్ టి. ఎబినేజర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎనోష్ కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 9వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటలకు కల్లూరు లోనే శ్రీకృష్ణ మ్యాంగో యార్డులో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో క్రిస్మస్ సందేశం సంగీత గానాలు క్యాండిల్ లైట్స్ సర్వీస్ కేక్ కటింగ్ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్,...

అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తాం న్యూడెమోక్రసీ



పాలేరు ఆర్.సీ నవంబర్11 ప్రజా జ్యోతి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం పాలేరు గ్రామంలో అమరవీరుల వర్ధంతి సభ జరపటం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీపాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జురి. వెంకటరామిరెడ్డి కూసుమంచి సబ్ డివిజన్ కార్యదర్శి ఐ. వెంకన్న. చెరుకుపల్లి వీరన్న మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం నిస్వార్థంగా పోరాడి అమరులైనటువంటి. నీలం రామచంద్రయ్య.జే సి ఎస్ ప్రసాద్.పో ట్ల రామ నరసయ్య. గొట్టిముక్కల జానకిరామ్ రెడ్డి. శ్రీ పాద శ్రీహరి. బోసన్న. విక్రమ్ అన్నా. కోటన్న.బాటన్నా. ఎల్లన్న. లింగన్న. పొట్లపల్లి శ్రీశైలం. కేతబోయిన రాధాకృష్ణ. చాపల అప్పయ్య. చిన్న నరసయ్య అనేకమంది అమరులయ్యారన్నారు. వారి ఆశయాన్ని స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే కార్మిక.రైతు.ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడ టమే మనం అమరులకు అర్పించి నిజమైన నివాళి అన్నారు. సర్ ప్రక్రియని వెంటనే ఆఫ్ చేసి 13కోట్ల ఓట్లు అక్రమ తొలగింపుకి పాల్పడ్డ జ్ఞానేష్ కుమార్ ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయాలని పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలన్నారు. రైతుల రుణాలు వెంటనే మాఫీ చేయాలని. కరువు నివారణ చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు చాపల సత్యనారాయణ, బత్తుల వీరన్న, బత్తుల రాంబాబు బత్తుల. దోమల వెంకన్న. సురేందర్. బత్తుల రామయ్య, చాపల నరేష్, చేపల కృష్ణయ్య,చాపల రామయ్య, భూక్యా బాబురావు,పోల్సింగు. లక్ష్మ, సురకంటి కోటిరెడ్డి, మద్దికుంట సత్యం, చల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో టీఆర్పీ టౌన్ కమిటీ నియామకం

నవంబర్ 19న ప్రారంభమయ్యే బీసీ రాజ్యాధికార

పాదయాత్రను విజయవంతం చేయాలి

బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలి

టీఆర్పీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు దామాల సత్యం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు,సంస్థాగత నిర్మాణంలో భాగంగా బుధవారం ఖమ్మం టౌన్ కమిటీని ఏర్పాటు చేసి పలువురు నాయకులకు వివిధ బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఆర్పీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు దామాల సత్యం, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు తేలపుట్ట జగపతి హాజరయ్యారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో నూతన కమిటీని ప్రకటించి నియామక పత్రాలు, పార్టీ కండువాలు అందజేశారు.ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శిగా కేతవరపు లెనిన్,టౌన్ కార్యదర్శిగా తాడిశెట్టి ఉపేందర్, కార్యదర్శిగా దేవరకొండ రామారావు, విద్యార్థి విభాగం బాధ్యతల్లో బొమ్మిడి శాంతన్ ,అదురి అజయ్ తో పాటు పలువురిని నియమించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దామాల సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయ అధికారం సాధించాలనే లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజ్యాధికార యాత్ర సెప్టెంబర్ 17న గోల్కొండ కోట నుంచి ప్రారంభమై ప్రస్తుతం నల్గొండ జిల్లాలో కొనసాగుతోందని తెలిపారు. ఈ యాత్ర నవంబర్ 19 నుంచి ఖమ్మం జిల్లాలో ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ వర్గాల ప్రజలు,యువత,విద్యార్థులు,ప్రజాసంఘాల నాయకులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.బీసీలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ,సామాజిక, ఆర్థిక రంగాల్లో తగిన వాటా, అధికారం దక్కాలంటే ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం, ప్రతి పట్టణం నుంచి పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి పాదయాత్రకు ఘనస్వాగతం పలకాలని కోరారు. తీన్మార్ మల్లన్న ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తెలంగాణలో బీసీల రాజ్యాధికారం సాధించే దిశగా ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు.అనంతరం పార్టీలో నూతనంగా చేరిన కేతవరపు లెనిన్, తాడిశెట్టి ఉపేందర్,రామారావు,బొమ్మిడి శాంతన్ తదితరులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. తీన్మార్ మల్లన్న ఆలోచనలు, బీసీల రాజ్యాధికార సాధన లక్ష్యాలు, సామాజిక న్యాయం పట్ల ఆకర్షితులై తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరినట్లు నూతన నాయకులు తెలిపారు.పార్టీ అభివృద్ధికి,రాబోయే బీసీ రాజ్యాధికార పాదయాత్ర విజయవంతానికి తమ వంతు కృషి చేస్తామని వెల్లడించారు.నూతనంగా నియమితులైన నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దామాల సత్యం సూచించారు.నవంబర్ 19న ఖమ్మం గడ్డపై ప్రారంభమయ్యే బీసీ రాజ్యాధికార పాదయాత్రను విజయవంతం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కదలిరావాలని టీఆర్పీ నాయకులు పిలుపునిచ్చారు.

యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల

అధ్యక్ష కార్యదర్శులుగా కంచర్ల శ్రీనివాసరావు నండ్రు వెంకటేశ్వరరావు (యన్వి)



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి మండల కేంద్రంలోనీ విశ్రాంత ఉద్యోగుల భవనం లో బుధవారం జరిగిన టీఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల 13వ మహాసభలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శి మరియు ఎర్రుపాలెం మండల ఇన్చార్జ్ అనుమోలు కోటేశ్వరరావు జిల్లా కార్యదర్శులు షేక్ నాగూర్ వలి, జి రామకృష్ణ, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద్ రావు, మధిర మండల అధ్యక్షులు బి నాగరాజు పర్యవేక్షకులుగా మధిర మండల ప్రధాన కార్యదర్శి ఈ వీరయ్య జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

టీఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల నూతన ఆఫీస్ బేరర్స్

అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు

ప్రధాన కార్యదర్శి నండ్రువెంకటేశ్వరరావు

ఉపాధ్యక్షులు టి రత్తమ్మ

ఎన్ సైదారావుకోశాధికారి ముండ్రు సుధాకర్

కార్యదర్శులుసిహెచ్ శివపార్వతి

టి వెంకటకృష్ణ, ఎన్ పుల్లారావు ఎన్ సాంబశివరెడ్డి ఆర్ రామకృష్ణ, కె సందీప్. టి ధనలక్ష్మి కె కృష్ణవేణి ఎం రాజేశ్వరి కె సత్యనారాయణ మహిళ కన్వీనర్ ఎస్ వెంకమ్మ క్రీడా కన్వీనర్ ఎం నాగేశ్వరరావు సంస్కృతిక కన్వీనర్ ఫాతిమా బేగం వివో టి టి కన్వీనర్ సిహెచ్ నరసింహారావు సోషల్ మీడియా కన్వీనర్ షేక్ ఖాజా మొహిద్దీన్ ఆడిటర్ షేక్ యాకూబ్ లను

మున్నూరు కాపుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తాం

తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం నగరంలోని మున్నూరు కాపు బాలుర వసతి గృహంలో తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లాకు చెందిన మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకులు,జేఏసీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.జిల్లా కమిటీ అధ్యక్షుడిగా ఆర్జేసి కృష్ణ,జిల్లా కార్యదర్శిగా బచ్చు విజయ్ కుమార్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు ఆర్జేసి కృష్ణ మాట్లాడుతూ తమపై నమ్మకంతో జిల్లా కమిటీ బాధ్యతలు అప్పగించిన సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు సమాజ అభ్యున్నతికి,సంక్షేమానికి,విద్యా, ఉద్యోగ,సామాజిక రంగాల్లో అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. సమాజంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని,యువతకు సరైన మార్గదర్శనం కల్పిస్తామని తెలిపారు.మున్నూరు కాపుల ఐక్యతను బలోపేతం చేస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామని అన్నారు.జిల్లా కార్యదర్శి బచ్చు విజయ్ కుమార్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంఘటిత శక్తిగా ముందుకు నడిపించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు.విద్యార్థులకు విద్యా పరంగా ప్రోత్సాహం అందించడం,యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడం,సంఘంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరి సహకారం తీసుకుంటూ నాయకులందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని పేర్కొన్నారు.మున్నూరు కాపు ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ లక్కినేని రఘు మాట్లాడుతూ మున్నూరు కాపు సమాజం విద్యా, ఆర్థిక,రాజకీయ, సామాజిక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. నూతన కమిటీ నాయకత్వంలో జిల్లాలో సంఘాన్ని బలోపేతం



చేస్తూ,యువతకు,విద్యార్థులకు ప్రోత్సాహం అందించి, సమాజ అభ్యున్నతికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.లక్కినేని సుధీర్ మాట్లాడుతూ మున్నూరు కాపుల ఐక్యతే సమాజ అభివృద్ధికి ప్రధాన బలమని,ప్రతి ఒక్కరూ సంఘం కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని అన్నారు. నూతన కమిటీకి తమ సంపూర్ణ సహకారం అందిస్తూ సమాజ సంక్షేమం కోసం కలిసి పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకులు, జేఏసీ నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులు మున్నూరు కాపుల సంక్షేమం, అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తామని వెల్లడించారు.

ఎల్నినో పై ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

రైతులు ఆరుతడి పంటల సాగుచేసేలా చైతన్యం తేవాలి

త్రాగు నీటికి ఇబ్బందులు రావద్దు

అధికారులతో సమీక్ష చేసిన అదనపు కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఎల్నినో ప్రభావం దృష్ట్యా జిల్లాలో రానున్న కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, తాగునీటి సరఫరా, వ్యవసాయ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పంటల సాగు, తాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ ప్రణాళికలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని, అన్ని ప్రాంతాల్లో నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.పాలేరు రిజర్వాయర్ లో మూడు నెలలకు, వైరా రిజర్వాయర్ లో ఐదు నెలలకు నీటి నిల్వలు ఉన్నాయన్నారు.నీటి లభ్యత తగ్గనున్న దృష్ట్యా, ఉన్న నీటిని తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.వరి,మొక్కజొన్న వంటి ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలను వేయకుండా రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటలు, ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు



రైతులను ప్రోత్సహించాలన్నారు. రైతుల్లో చైతన్యం తీసుకురావడానికి కళాజాత బృందాల ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని, అలాగే వాయిస్ మెసేజ్‌ల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి.మధుసూదన్,జిల్లా పశు సంవర్ధక అధికారి డా.పురందర్,విద్యుత్ శాఖ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి,ఆర్డబ్ల్యూఎస్ ఇఇ వాణిశ్రీ,వ్యవసాయ, గ్రామీణ నీటి సరఫరా, మున్సిపల్,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు

ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు

జిల్లా ఉపాధికల్పన అధికారిణి మాధవి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ఈ నెల 13 శుక్రవారం ఖమ్మంలోని టిటిడిసి హవేలీ రెస్ట్రెంట్ ఎదురుగా లో ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించబడుతున్నట్లు జిల్లా ఉపాధి కల్పనా అధికారిణి యన్.మాధవి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళా ద్వారా ప్రముఖ ప్రైవేట్ కంపెనీలలో పలు ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు అన్నారు.అపోలో ఫార్మసీ (హైదరాబాద్) లో ఖమ్మం లొకేషన్ కొరకు డి,బి ఎం -ఫార్మసీ పూర్తి చేసిన 18 నుండి 30 సంవత్సరాల వయసు గల అభ్యర్థులకు 10 ఫార్మసిస్ట్ పోస్టులు రూ. 12,500 నుండి రూ 25,000 వేతనం,అలాగే హైదరాబాద్ లొకేషన్ కొరకు 10వ తరగతి, ఇంటర్ లేదా ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన వారికి 15 ఫార్మసిస్ట్ అసిస్టెంట్ పోస్టులు అందుబాటులో ఉన్నాయని అన్నారు.అదేవిధంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్రైఫ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ నందు మేనేజర్, చీఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్,డిస్ట్రిబ్యూషన్ మేనేజర్, లైఫ్ పోర్ట్‌ఫోలియో మేనేజర్ విభాగాల్లో మొత్తం 40 ఖాళీలను భర్తీ చేయనున్నారని తెలిపారు.ఈ పోస్టులకు ఇంటర్,ఏదైనా డిగ్రీ లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, 25 నుండి 65 సంవత్సరాల వయసు కలిగిన వారు అర్హులని,ఎంపికైన వారికి ఏడాదికి రూ.1.5 లక్షల నుండి 3.6 లక్షల వరకు వేతనంతో పాటు ఇన్సెంటివ్‌లు ఉంటాయని అన్నారు.అర్హత, ఆసక్తి గల జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో ఈ నెల 13 శుక్రవారం ఉదయాన్నే నిర్వహించే జాబ్ మేళాకు హాజరు కావాల్సిందిగా అన్నారు.ఇతర పూర్తి వివరాల కోసం అభ్యర్థులు 7207 917714, 7036862017 ఫోన్ నంబర్లలో సంప్రదించగలరని జిల్లా ఉపాధి కల్పనా అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

భద్రతా సిబ్బందికి యూనిఫామ్‌ల పంపిణీ కార్యక్రమం

మధిర ప్రజా జ్యోతి వ్యవసాయ మార్కెట్ కమిటీ, మధిర పరిధిలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులకు నూతన యూనిఫామ్‌లను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు బుధవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి పి. వీరాంజనేయులు పాల్గొని సెక్యూరిటీ సిబ్బందికి యూనిఫామ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ నరసింహారావు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని,వారి సేవలను గుర్తిస్తూ అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కమిటీ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.



బౌద్ధక్షేత్రం వద్ద 100 అడుగుల జాతీయ జెండా ఏర్పాటు కు సన్నాహాలు.



నేలకొండపల్లి, నవంబర్ 11 ప్రజా జ్యోతి: దక్షిణ భారతదేశంలో కెల్లా అతి పెద్దదైన బౌద్ధక్షేత్రం వద్ద 100 అడుగుల జాతీయ జెండాను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు ప్రారంభించారు. ఐవీవో సంస్థ ఆధ్వర్యంలో భారీ జాతీయ పతకాన్ని ఏర్పాటు చేసేందుకు బౌద్ధక్షేత్రం వద్ద స్థలం ను బుధవారం సందర్శించారు. ఐవీవో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్.జీ మధుసూధన్రావు ఆధ్వర్యంలో బౌద్ధక్షేత్రం ను పరిశీలించారు. 100 అడుగులు ఎత్తు, 12 అడుగులు వెడల్పు, 12 అడుగులు పొడవు, 8 అడుగుల లోతులో పటిష్టమైన బేస్ నిర్మించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర కమిటి బృందం పరిశీలన చేశారు. సాయిల్ టెస్టింగ్, మాస్టర్ పోల్. పరిశీలన అనంతరం సంబంధిత అనుమతులు త్వరగతిన పొంది.. ఈ ప్రాజెక్ట్ ను వీలైనంత త్వరగా పూర్తి చేసి జాతికి అంకితం చేయాలని ఐవీఓ బృందం లక్ష్యమని పేర్కొన్నారు. సైనికుల సహకారంతో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్ట్ అసియా ఖండంలోనే రెండోది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తో పాటు ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో శ్రీనిధి విద్యార్థినికి సిల్వర్ మెడల్



మధిర ప్రజా జ్యోతి ఖమ్మంస్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో మధిర మండల జట్టు ద్వితీయ స్థానం సాధించి ద్వితీయ బహుమతి కైవసం చేసుకుంది. ఈ జట్టులో శ్రీనిధి పాఠశాలకు చెందిన విద్యార్థిని టి. రితిజ్ఞ ప్రాతినిధ్యం వహించి అద్భుత ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది . ఈ సందర్భంగా పాఠశాల స్కూల్ అసెంబ్లీలో విద్యార్థినికి లభించిన సిల్వర్ మెడల్‌ను పాఠశాల డైరెక్టర్ సి.హెచ్. చందు చేతుల మీదుగా అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ బి. అంజన్ బాబు,ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు, పీడీ ప్రవీణ్ కుమార్, పీఈటీ శివ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

సన్న బియ్యం పేరుతో ధరల దోపిడీ!

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ చిల్లర ధరల కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారంటూ వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిరుమలాయపాలెం మండలంలోని పలు ప్రాంతాల్లో,ఉన్న కిరాణా దుకాణాలు మరియు సూపర్ మార్కెట్లలో బియం విక్రయాలపై పర్యవేక్షణ కొరవడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బియ్యం ధరల నియంత్రణపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, నిర్ణీత గరిష్ఠ చిల్లర ధరలకు మించి విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తోంది. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో ఆ ఆదేశాలు ఎంతవరకు అమలవుతున్నాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దుకాణాల్లో బియ్యం ధరల పట్టికలు, సంచులపై ముద్రించిన ధరలు, వాస్తవ విక్రయ ధరలను అధికారులు తనిఖీ చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. మరోవైపు దొడ్డి బియ్యాన్ని మరింత శుద్ధి చేసి సన్న బియ్యం పేరుతో విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినియోగదారుల నుంచి వినిపిస్తున్నాయి. నాణ్యత, రకం విషయంలో స్పష్టత లేకుండానే అధిక ధరలకు విక్రయిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవమెంత అన్నది సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి తేల్చాల్సి ఉంది. ప్రభుత్వం ఒకవైపు ధరల నియంత్రణకు చర్యలు ప్రకటిస్తుంటే, మరోవైపు స్థానికంగా వ్యాపారుల విక్రయాలపై నిరంతర తనిఖీలు కనిపించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. మండలంలోని బియ్యం దుకాణాలు, టోకు వ్యాపార కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ధరల



ఉల్లంఘనలు గుర్తించాలని కోరుతున్నారు. బియ్యం రకం, నాణ్యత, తూకం, ధరల వివరాలను పరిశీలించి అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం బీపీటీ, కేఎన్ఎం రకాల బియ్యానికి కిలోకు రూ.66, ఆర్ఎన్ఆర్ (తెలంగాణ సోనాకు) రూ.74, హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రకాలకు రూ.79 గరిష్ఠ చిల్లర ధరలను నిర్ణయించింది. నిర్ణీత ధరలకు మించి విక్రయించే వారిపై చర్యలు తీసుకునేందుకు పౌరసరఫరాల శాఖ తనిఖీలను కూడా ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలో తిరుమలాయపాలెం మండలంలోనూ సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి ప్రజలకు న్యాయమైన ధరలకు నాణ్యమైన బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

గ్రామాభివృద్ధే లక్ష్యం.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం!

బచ్చోడు ప్రగతికి సర్పంచ్ నందిపాటి మల్లికార్జున కృషి





తిరుమలాయపాలెం,ప్రజా జ్యోతి న్యూస్ నవంబర్ 11: గ్రామాభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బచ్చోడు గ్రామ సర్పంచ్ నందిపాటి మల్లికార్జున కృషి చేస్తున్నారు. గ్రామంలో తాగునీరు, విద్యుత్తు, రహదారులు వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యల పరిష్కారంతో పాటు ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారిస్తున్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. గ్రామాల్లో ప్రజలకు తాగునీరు, విద్యుత్తు, రహదారుల సౌకర్యాలు అత్యంత అవసరం. ఈ సదుపాయాల్లో సమస్యలు ఎదురైతే ప్రజలు నిత్యజీవితంలో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ముఖ్యంగా తాగునీటి సరఫరాలో అంతరాయాలు, విద్యుత్తు సమస్యలు, రహదారుల ఇబ్బందులు ప్రజల జీవనంపై ప్రభావం చూపుతాయి. ఇలాంటి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం గ్రామాభివృద్ధిలో కీలకమైన అంశం. గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పారిశుద్ధ్యం, వీధి దీపాలు, మురుగు కాలువలు, అంతర్గత రహదారుల మెరుగుదల వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రజల అవసరాలను గుర్తించి, గ్రామానికి ఉపయోగపడే అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లడం ద్వారా మెరుగైన వసతులు కల్పించవచ్చు. ఈ దిశగా సర్పంచ్ నందిపాటి మల్లికార్జున గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారు. గ్రామాభివృద్ధి అనేది ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థుల సమన్వయంతోనే సాధ్యమవుతుంది. ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టడం అవసరం. గ్రామానికి అవసరమైన నిధులను సమకూర్చుకోవడం, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా బచ్చోడు గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లవచ్చు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ, గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే లక్ష్యంగా సర్పంచ్ నందిపాటి మల్లికార్జున ముందుకు సాగుతున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 108వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు,



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 108వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎరుపాలెం మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో గల యూనియన్ బ్యాంకు ఆవరణము నందు వినియోగదారులతో కలిసి బ్యాంకు సిబ్బంది 108 వ్యవస్థపక దినోత్సవ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ ధీరావత్ వినోద్ కుమార్ మాట్లాడుతూ నమ్మకం,సేవ,నిబద్ధత, ఐక్యత అనే విలువలతో 108 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న బ్యాంకు చరిత్ర నిజంగా గర్వించదగినది అన్నారు. ప్రతి ఖాతాదారునికి మరింత మెరుగైన సేవలు అందించాలని, ప్రతి బాధ్యతను అత్యుత్తమ నైపుణ్యంతో నిర్వహించాలని తెలిపారు.మన బ్యాంకును మరింత బలోపేతం చేయడానికి సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సబ్ మేనేజర్ అన్ తేజా,శరత్చంద్ర,యల్ రవికుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజులు,

గత రెండు సంవత్సరాల నుండి జ మలాపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు బ్యాంకు మేనేజర్ ధీరావత్ వినోద్ కుమార్ ఫీజులు చెల్లిస్తున్నారు. గత రెండు సంవత్సరాల వలె ఈ సంవత్సరము పాఠశాలలో గల 13 మంది పదవ తరగతి విద్యార్థుల ఫీజులకు సంబంధించిన నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగులవంచ జ్యోతి కి అందించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ మంచిగా చదువుకొని మీరు అనుకున్న లక్ష్యాలను సాధించాలని,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులకు వృద్యాపంలో అండగా ఉండి మంచిగా చూసుకోవాలని తెలిపారు.పాఠశాలకు గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభావం

మహబూబ్ నగర్ : తెలంగాణలో త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీకి అగ్నిపరీక్షగా మారే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చూపుతున్న అలసత్వం.. ముఖ్యంగా రెండో వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ) అమలుపై నెలకొన్న ప్రతిష్టంభన ఉద్యోగ వర్గాల్లో తీవ్ర అసంతృప్తికి కారణమవుతోంది. తమ చిరకాల డిమాండ్లను నెరవేర్చకపోతే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా ఓటు వేయడమే కాకుండా, స్వయంగా ప్రచారం చేసి గుణపాఠం చెబుతామని ఉద్యోగ సంఘాలు హెచ్చరిస్తుండటం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమవుతోందిప్రస్తుతం మహబూబ్‌నగర్– రంగారెడ్డి–హైదరాబాద్, అలాగే వరంగల్– ఖమ్మం– నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లో ఎన్నికల వేడి మొదలైంది. ఈ రెండు నియోజకవర్గాల పరిధిలోని ఆరు జిల్లాల్లో కలిపి సుమారు నాలుగు లక్షల మందికి పైగా ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్ సిబ్బంది గ్రాడ్యుయేట్లుగా ఉన్నారు.

పిఆర్సి సాధన, సిపిఎస్ రద్దు లక్ష్యంగా జరగబోయే పోరాటాలకు సిద్ధం కావాలి

టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ పిలుపు





ఎర్రుపాలెం ప్రజా జ్యోతి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు తక్షణమే పిఆర్సి అమలు చేయాలని,సిపిఎస్ ను రద్దు చేయాలని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన ఎర్రుపాలెం విశ్రాంతి ఉద్యోగుల భవనశే నందు మండల 13వ మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రంజాన్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సీ ఇవ్వకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉద్యోగ,ఉపాధ్యాయ పెన్షనర్లు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని,అసంతృప్తి తొలగాలంటే పిఆర్సీని వెంటనే ప్రకటించడం మినహా ప్రభుత్వము దగ్గర వేరే దారి ఏది లేదని తెలియజేశారు. 40 నెలల కాలంగా పిఆర్సీని నిలుపుదల చేసిన ప్రభుత్వం గతంలో ఎప్పుడూ లేదని విమర్శించారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో మీనమేషాలు లెక్కిస్తుందని, ఉద్యోగులు సమాజంలో భాగం అని గ్రహించాలని హితవు పలికారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో ఇదే విధమైన కాలయాపన చేస్తే వచ్చే ఎన్నికల్లో ఇబ్బంది ఎదుర్కొంటుందని తెలియజేశారు. ప్రభుత్వం తక్షణమే పిఆర్సీని ప్రకటించడంతోపాటు, సిపిఎస్ రద్దు చేయడం, పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి నిర్దిష్ట కాలపట్టిక రూపొందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు పేరుతో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం సరికాదని హితవు పలికారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని కోరారు.యాప్ ల భారం తగ్గించి, ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయాలని కోరారు.

మండల విద్యాశాఖ అధికారి బి.మురళీమోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగంతో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అన్నారు. మారుతున్న కాలానుగుణంగా ఉపాధ్యాయులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని విధ్యార్థులకు నాణ్యమైన విధ్యను అందించాలన్నారు. మండల అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో తొలుత సంఘ ఉద్యమ పతాకాలు ఎస్టిఎఫ్ఐ టిఎస్ యు టి ఎఫ్ పతాకాలను డివిజన్ సీనియర్ నాయకులు దొండపాటి రమేష్, సోషల్ వెల్ఫేర్ గురుకుల విధ్యాలయం పిన్సిపల్ శ్రీమతి చావ జ్యోతి ఆవిష్కరించారు.

ఖమ్మం జిల్లా కార్యదర్శులు అనుమోలు కోటేశ్వరరావు,షేక్ నాగూర్ వలి, జి.రామకృష్ణ లు మాట్లాడుతూ

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించకపోతే పోరాడుతామని,జేఏసీ కి ఇచ్చిన హామీ మేరకు వెంటనే పిఆర్సి నివేదిక తెప్పించుకొని అమలు చేయాలని,పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. సిపిఎస్ విధానం రద్దు చేయాలని, 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వెంటనే అమలు చేయాలని కోరారు. అదేవిధంగా అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయుల పదోన్నతులు,బదిలీల షెడ్యూల్ ని విడుదల చేయాలని,సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించి డైట్ లెక్చరర్లు,ఎంఈఓ, డిప్యూటీ ఇఓ పదోన్నతులను కల్పించాలని కోరారు. కేజీబీవీ ఉద్యోగ, ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, గురుకుల ఉపాధ్యాయులకు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 హెడ్ ద్వారా వేతనాలు చెల్లిస్తూ,హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఆశ్రమ పాఠశాలల్లోని పండిట్,పీఈటి పోస్టులు అప్ గ్రేడ్ చేసి పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నెలకు 2,000 వేల కోట్ల చొప్పున పెండింగ్ బిల్లులకు విడుదల చేయాలని కోరారు. పాఠశాలలకు కంప్యూటర్ ఇన్ స్టేక్టర్లను నియమించాలని, విద్యార్థులకు సరిపడా నోటు పుస్తకాలను, వర్క్ బుక్ లను ,టెస్ట్ పుస్తకాలను అందించాలని కోరారు.

మహాసభలో సంవత్సర కాలానికి సంబంధించి సంఘ కార్యక్రమాల నివేదికను,భవిష్యత్ కర్తవ్యాలను మండల ప్రధాన కార్యదర్శి నంద్రు వెంకటేశ్వరరావు ప్రవేశ పెట్టారు. అనంతరం నివేదికపై చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాంతీయ కార్యాలయం కన్వినర్ ఎ.వినోదరావు మధిర మండల అధ్యక్షుడు కార్యదర్శులు బండారు నాగరాజు, ఈ.వీరయ్య, ఎర్రుపాలెం మండలం ఉపాధ్యక్షులు టి.రత్తమ్మ, నీలం సైదారావు టి ఏ పీ ఆర్ పి ఏ నాయకులు టి ఆంజనేయులు, మీరాఖాన్,సాంబయ్య, నీలం అజయ్ కుమార్, రాజారావు,బి.డేవిడ్ రాజు, ఎం.ఆశీర్వాధం, మండల నాయకులు సిహెచ్ శివపార్వతి,ఖా జా మొహిద్దిన్,జీవన్, సందీప్, భరత్, టి రమేష్, డివి శ్రీను, కే కృష్ణవేణి, ధనలక్ష్మి, వెంకటకృష్ణ, నరసింహారావు, ప్రసాద్,వీడి సాంబశివరెడ్డి, పిడి నాగేశ్వరరావు, సీతారామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరకు తగ్గకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి మద్దతు ధరకు తగ్గకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ వ్యాపారులు, రైస్ మిల్లర్లను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ఆదేశాల మేరకు సత్తుపల్లి,తల్లాడ, కల్లూరు మండలాలకు చెందిన ధాన్యం వ్యాపారులు, రైస్ మిల్లర్లతో సత్తుపల్లి మిల్ పాయింట్ వద్ద జిల్లా పౌర సరఫరాల అధికారి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి మాట్లాడుతూ, రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు ఏమాత్రం తగ్గకుండా చెల్లించాలని స్పష్టం చేశారు.సన్నరకం ధాన్యానికి క్వింటాలకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర రూ. 2,481 తో పాటు, ప్రభుత్వం అందించే బోనస్ రూ. 500 కలిపి మొత్తం రూ. 2,981 చెల్లించాలన్నారు. ?దొడ్డురకం ధాన్యానికి క్వింటాలుకు కనీస మద్దతు ధర రూ. 2,461 చెల్లించాలనీ తెలిపారు. ?కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయరాదని, వీలైతే రైతులకు అండగా నిలుస్తూ మద్దతు ధర కంటే ఎక్కువ ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేయాలని వ్యాపారులు,మిల్లర్లకు సూచించారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి రైతులను నష్టపరిచే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల అధికారి హెచ్చరించారు. రైతులు కూడా తమ ధాన్యాన్ని కనీస మద్దతు ధర లేదా అంతకంటే ఎక్కువ చెల్లించే వ్యాపారులకే విక్రయించాలని విజ్ఞప్తి చేశారు.

నల్గొండలో నవంబర్ 15వ రైతాంగ మహా బహిరంగ సభను జయప్రదం చేయండి.

రైతు కార్మిక సంఘాల జిల్లా నాయకులు దివ్వెల వీరయ్య,మద్దాల ప్రభాకరరావు.



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభల సందర్భంగా నవంబర్ 15న నల్గొండ పట్టణంలోని మర్రిగూడ బైపాస్ జంక్షన్ నుంచి ఎన్జీ కాలేజీ వరకు నిర్వహించే రైతాంగ మహా ప్రదర్శన, అనంతరం జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని రైతు కార్మిక సంఘాల నాయకులు దివ్వెల వీరయ్య,మద్దాల ప్రభాకరరావు ప్రజలకు పిలుపునిచ్చారు. ఎర్రుపాలెం మండలశీ రేమిడిచర్ల గ్రామంలో మహాసభల జయప్రదంకు సీనియర్ నాయకులు కొండపాటి శివయ్య అధ్యక్షతన జనరల్ బాడి నిర్వహించారు..ఈ కార్యక్రమ లో దివ్వెల వీరయ్య మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్న నేడు తీవ్ర సంక్షోభంలో ఉన్నాడని, రైతులు పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధర లభించక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండించినా పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాని దుస్థితి నెలకొందని అన్నారు.రైతాంగ హక్కుల సాధన కోసం కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను వెనక్కి తీసుకునేలా చేసిన ఘనత రైతాంగ పోరాటానిదని అన్నారు.నవంబర్ 15న జరిగే మహా ప్రదర్శన, బహిరంగ సభకు రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువత, విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు వేలాదిగా తరలివచ్చి రైతాంగ ఐక్యతను చాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో దివ్వెల వీరఆంజనేయులు,నాగులవంచ వెంకట్రామయ్య,లగడపాటి అప్పారావు, గురవయ్య, కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పరీక్షగా ఉద్యోగుల అసంతృప్తి!

హైదరాబాద్ : తెలంగాణలో రెండో వేతన సవరణ సంఘంనివేదిక అమలు ఆలస్యం అధికార కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా మరో సవాల్‌గా మారుతోంది. ఇప్పటికే పీఆర్సీ కోసం ఎదురుచూస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు.. ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభావం రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై పడే అవకాశాలున్నాయనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. తెలంగాణలో రెండో పీఆర్సీ ప్రక్రియ ప్రారంభమై మూడేళ్లు దాటుతున్నా.. ఇప్పటివరకు నివేదికపై స్పష్టత రాకపోవడం ఉద్యోగుల్లో ఆందోళనకు కారణమవుతోంది. 2023 అక్టోబర్‌లో రెండో పీఆర్సీని ఏర్పాటు చేయగా.. ఆరు నెలల్లో సిఫార్సులు అందించాల్సి ఉంది. అయితే గడువు దాటినా నివేదిక పెండింగ్‌లోనే ఉండటంతో ఉద్యోగ సంఘాలు పలుమార్లు ప్రభుత్వాన్ని ప్రశ్నించాయి.ఈ ఏడాది మే 2న ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. పీఆర్సీ నివేదికను త్వరగా అందించాలని అధికారుల కమిటీని ఆదేశించినట్లు ప్రకటించారు. నివేదిక ఆధారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

మల్లు భట్టి విక్రమార్క గురించి మాట్లాడే ముందు మీ స్థాయి ఏమిటో తెలుసుకొని మాట్లాడండి కమల్‌రాజ్!

మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్

మధిర ప్రజా జ్యోతి పట్టణంలో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ చేసిన ఆరోపణలపై మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ ఘాటుగా స్పందించారు.

కమల్‌రాజ్ గారూ.. మల్లు భట్టి విక్రమార్క గారిని విమర్శించే ముందు మీరు గతంలో మధిరకు చేసిన అభివృద్ధి ఏమిటో ఆలోచించుకోండి! అని హితవు పలికారు.

జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్నప్పుడు మధిరకు ఏం చేశారు?

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో మధిరకు ఎన్ని నిధులు తీసుకొచ్చారు? ఎన్ని రహదారులు నిర్మించారు? ఏ గ్రామానికి ఏ అభివృద్ధి పనులు చేశారు? ప్రజలకు లెక్కలు చెప్పండి. విమర్శలు చేయడం కాదు.. ఆధారాలతో మాట్లాడాలి.

ఇందిరమ్మ ఇళ్ల గురించి మాట్లాడే ముందు ఇల్లందులపాడులో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిస్థితి చూడండి! పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చిన మీరు, పదేళ్ల పాలనలో ఎంతమందికి పూర్తిస్థాయిలో ఇళ్లు అందించారు? ఇల్లందులపాడు వద్ద అసంపూర్తిగా మిగిలిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిస్థితి ప్రజలకు తెలియదా? మీరు నిజంగా పేదలందరికీ ఇళ్లు ఇచ్చి ఉంటే, నేటికీ ఎంతోమంది నిరుపేదలు అద్దె ఇళ్లలో, గుడిసెల్లో ఎందుకు జీవిస్తున్నారు? దీనికి సమాధానం చెప్పకుండా ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్లపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది.

దెందుకూరు దళిత మహిళకు అన్యాయం జరిగితే న్యాయం చేస్తాం!

దెందుకూరులో ఒంటరి దళిత మహిళకు



ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాలేదని ఆరోపిస్తున్నారు. గతంలో వారికీ ఇందిరాగాంధీ హయాంలో ఇంటి స్థలం, వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో ఇళ్ల కేటాయింపులు జరిగిన విషయాన్ని పరిశీలించాలి. అయినప్పటికీ అర్హులైన వారికి అన్యాయం జరిగి ఉంటే విచారణ జరిపించి న్యాయం చేసే బాధ్యత మాది.

మధిర అభివృద్ధికి ఉపయోగపడే ఔటర్ రింగ్ రోడ్డును కూడా విమర్శిస్తారా?

మధిర పట్టణ భవిష్యత్తు, రవాణా సౌకర్యాలు, పట్టణ విస్తరణను దృష్టిలో పెట్టుకొని ఔటర్ రింగ్ రోడ్డు ప్రణాళికను ముందుకు తీసుకెళ్తున్నారు. ఇలాంటి అభివృద్ధి పనులపై నిర్మాణాత్మక సూచనలు చేయాలి తప్ప రాజకీయ విమర్శలు చేయడం సరికాదు.

గేదెల పంపిణీపై ఆరోపణలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోండి!

గతంలో మహిళల నుంచి రూ.1,100 చొప్పున సేకరించి బ్యాంకులో జమ చేసి, వచ్చిన వడ్డీతో కలిపిన మొత్తాన్ని గేదెల పంపిణీకి వినియోగించే విధానం ఉంది. దీనిపై పూర్తి అవగాహన లేకుండా ఆరోపణలు చేయడం తగదు. మీ ప్రభుత్వంలో గొర్రెల పంపిణీలో జరిగిన అవినీతి లాంటిది ఇది కాదు

కాంట్రాక్టర్లకు ప్రజాధనం దోచిపెడుతున్నారని ఆధారాలు చూపించండి!

ఏ అభివృద్ధి పనిలో అవినీతి జరిగింది? ఎంత ప్రజాధనం దుర్వినియోగమైంది? ఆధారాలు ఉంటే ప్రజల ముందు పెట్టండి. నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దు.

జవహర్ ఎత్తిపోతల పథకం మధిర, ఎర్రుపాలెం రైతులకు ఒక వరం!

మధిర మండలం వంగవీడు సమీపంలో సుమారు రూ.630.30 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం మధిర, ఎర్రుపాలెం మండలాల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూర్చనుంది. సుమారు 33 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి భరోసా కల్పించడంతో పాటు, భవిష్యత్తులో సుమారు 50 వేల ఎకరాల వరకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. చివరి ఆయకట్టు రైతులకు నీటి సమస్యను పరిష్కరించి, రెండు పంటలు పండించుకునే అవకాశాలను మెరుగుపరిచే ఈ ప్రాజెక్టు మల్లు భట్టి విక్రమార్క గారి ప్రత్యేక చొరవకు నిదర్శనం.

మహిళల సంక్షేమం, మధిర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం!

మహిళల ఆర్థిక స్వావలంబన, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోంది. మధిరలో రహదారులు, తాగునీరు, భూగర్భ డ్రైనేజీ, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కోట్లాది రూపాయలతో పనులు జరుగుతున్నాయి. మరి పదేళ్లు అధికారంలో ఉండి మధిరకు మీరు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పండి. మల్లు భట్టి విక్రమార్క గారు మధిర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతుంటే, దానిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని పారుపల్లి విజయకుమార్ అన్నారు. విమర్శలకు సమాధానం అభివృద్ధితోనే చెబుతాం. మధిర అభివృద్ధి, పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, మహిళల ఆర్థిక సాధికారతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.

మీకు సమయం ఉంటే ఒకసారి మా వెంట రండి జరుగుతున్న అభివృద్ధి పనులు ఏంటో మీకు కళ్ళకు కట్టినట్టుగా చూపిస్తాం అన్నారు

ఈ సమావేశంలో కర్నాటి రామారావు – జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, పులిబండ్ల చిట్టిబాబు – జిల్లా సెక్రెటరీ, సూరం శెట్టి కిషోర్ – కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తూమాటి నవీన్ రెడ్డి – నియోజకవర్గం అధ్యక్షుడు, పగిడిపల్లి శ్రీనివాసరావు – దెందుకూరు సర్పంచ్, బిట్రా ఉద్దండయ్య, షేక్ జాకీర్ హుస్సేన్, గంగరాజు, షేక్ గౌసుద్దీన్, కమలాకర్, వెంపటి రమేష్ బాబు మొదలగువారు పాల్గొన్నారు

మిరప పంటలో నల్ల తామర నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

రైతులకు ఉద్యాన శాస్త్రవేత్తల సూచన

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి మిరప పంటలో నల్ల తామర నివారణకు రైతులు సమగ్ర సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు మరియు సి ఏ బి ఐ స్వచ్ఛంద సంస్థ వారు సూచించారు.వైరా కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాలకు చెందిన ఉద్యాన శాఖ అధికారులు, అభ్యుదయ రైతులకు మిరపలో నల్ల తామర ఉధృతి, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం.వి.మధుసూదన్ మాట్లాడుతూ,ఖమ్మం జిల్లాలో అధిక విస్తీర్ణంలో మిరప సాగు చేస్తున్నారని,ప్రస్తుతం జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో నల్ల తామర పురుగు ఆశించినట్లు గుర్తించామని తెలిపారు. రైతులకు సస్యరక్షణ చర్యలపై వివిధ మార్గాల ద్వారా అవగాహన కల్పిస్తూ, పంట నష్టాన్ని తగ్గించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.వరంగల్ ఉమ్మడి జిల్లాల నుంచి హాజరైన జిల్లా ఉద్యాన అధికారులు తమ జిల్లాల్లో మిరప సాగు పరిస్థితులు, పంట వివిధ దశల్లో ఉన్న తీరు, నల్ల తామర ఉధృతి వివరాలను శాస్త్రవేత్తలకు





తెలియజేశారు.అనంతరం ఉద్యాన శాస్త్రవేత్తలు డా. అనిత, డా.ప్రశాంత్, డా. పావని, సి ఏ బి ఐ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మంజరి రైతులకు నల్ల తామర నివారణకు చేపట్టాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులు,సస్యరక్షణ చర్యలను వివరించారు. పంటను నిరంతరం పరిశీలించడం,పురుగు ఉధృతిని గుర్తించడం, అవసరమైన నివారణ చర్యలను సకాలంలో చేపట్టడం ద్వారా పంట నష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు.అలాగే మొబైల్ యాప్‌ల సహాయంతో పంటలో వచ్చే తెగుళ్లు, పురుగులను గుర్తించి తగిన నివారణ చర్యలు తెలుసుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో వైరా ఉద్యాన అధికారి ఆకుల వేణు, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉద్యాన అధికారులు,అభ్యుదయ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులు తమ సందేహాలను శాస్త్రవేత్తలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

ప్రజలకు మేలు జరిగేలా భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్,సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

నవంబర్ నెలాఖరులోగా ప్రతి జిల్లాలో తొలి విడత రీసర్వే లక్ష్యాన్ని పూర్తి చేయాలి


రీసర్వేలో నాణ్యతకు ప్రాధాన్యత.. తొందర పాటుతో తప్పులకు తావివ్వకూడదు

మండలాల వారీగా ప్రత్యేక సర్వే బృందాలను ఏర్పాటు

లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలి

రీసర్వేలో అవకతవకలకు పాల్పడితే సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు

భూముల రీసర్వే ప్రక్రియపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి రాష్ట్రంలో భూముల రీసర్వే ప్రక్రియను ప్రజలకు మేలు జరిగేలా, సానుకూల వాతావరణంలో పకడ్బందీగా,పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్,సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.రీసర్వేలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,తొందరపాటుతో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.బుధవారం హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో భూముల రీసర్వే ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి కలెక్టరేట్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ భూముల రీసర్వే ప్రక్రియపై ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించామని, ఉమ్మడి జిల్లాలలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు రెవెన్యూ అంశాలపై సమీక్షలు నిర్వహించామని తెలిపారు.రీసర్వే ఫలితాలు క్షేత్రస్థాయిలో ఎలా ఉన్నాయో తెలుసుకునేందుకు గ్రౌండ్ రిపోర్టులను సేకరిస్తున్నామని పేర్కొన్నారు. రీసర్వే సందర్భంగా ఎదురవుతున్న సమస్యలు, లోపాలు, వాటి పరిష్కార మార్గాలపై సమగ్రంగా చర్చిస్తున్నామని తెలిపారు. రీసర్వే ఎస్ఓపీని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. భూముల రీసర్వేకు సంబంధించి రూపొందించిన ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ)ను అధికారులు పక్కాగా అమలు చేయాలని మంత్రి సూచించారు.క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా అవసరమైన మార్పులు, సవరణలు చేపట్టాలని తెలిపారు. కేవలం ఉన్నతాధికారులను సంతృప్తిపరిచే నివేదికలు కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా నివేదికలు ఉండాలని స్పష్టం చేశారు.నవంబర్ నెలాఖరులోగా ప్రతి జిల్లాలో తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాలతో పాటు నక్షా లేని గ్రామాల్లో రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. రీసర్వే పనుల్లో అధికారులు పూర్తి బాధ్యతతో, చిత్తశుద్ధితో వ్యవహరించాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.మండలాల వారీగా సర్వే బృందాల ఏర్పాటు ప్రతి మండలంలో రీసర్వే కోసం అవసరమైన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అందుబాటులో ఉన్న లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. రీసర్వే పనులను వేగవంతం చేసేందుకు సర్వే బృందాల సంఖ్యను పెంచాలని తెలిపారు.రాబోయే ఏడాదిన్నర కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో భూముల రీసర్వే ప్రక్రియను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ మేరకు జిల్లా కలెక్టర్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు.రీసర్వేలో పారదర్శకత, నాణ్యత తప్పనిసరి రీసర్వే జరిగే సమయంలో సంబంధిత గ్రామాల రైతులకు ముందుగానే సమాచారం అందించాలని, స్థానిక రైతుల సమక్షంలోనే సర్వే ప్రక్రియ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రైతులకు ముందస్తుగా నోటీసులు జారీ చేయడంతో పాటు అవసరమైన కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలిపారు. సర్వే నివేదికల పై అభ్యంతరాలు ఎలా సమర్పించాలి, ఎక్కడ సమర్పించాలి, ఏ విధంగా పరిష్కరించబడతాయి అనే అంశాలపై ప్రజలకు ముందుగానే అవగాహన కల్పించాలని ఆదేశించారు.రీసర్వే పూర్తయిన గ్రామాల్లో సర్వే వివరాలను ప్రజలకు తెలియజేస్తూ దండోరా వేయించాలని, ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించేందుకు అవకాశం కల్పించాలని తెలిపారు.ప్రజలకు రీసర్వే వివరాలు పూర్తిస్థాయిలో తెలియజేయాలని, వచ్చిన అభ్యంతరాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. రీసర్వే పూర్తయిన ప్రాంతాల్లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను క్యూఆర్ కోడ్‌తో అందించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో భూముల సర్వే వివరాలు, రికార్డులు కచ్చితత్వంతో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అసైన్డ్ భూముల పట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాలి.అసైన్డ్ భూములకు సంబంధించి పట్టాలు అసలైనవా, నకిలీవా అనే అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని మంత్రి సూచించారు. పట్టా పొందిన వ్యక్తులే ప్రస్తుతం ఆ భూములపై ఆధీనంలో ఉన్నారా లేదా అనే విషయాన్ని నిర్ధారించాలని తెలిపారు. గతంలో ఒకరికి పట్టా ఇచ్చినప్పటికీ ప్రస్తుతం మరొకరు భూమిని అనుభవిస్తున్నట్లయితే, ప్రస్తుత అనుభవదారుడు అర్హుడా కాదా అనే అంశాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించాలని ఆదేశించారు.పట్టాలో పేర్కొన్న విస్తీర్ణానికి, క్షేత్రస్థాయిలో ఉన్న భూమి విస్తీర్ణానికి మధ్య తేడాలు ఉన్నాయా అనే విషయాన్ని కూడా క్షేత్రస్థాయిలో సరిచూసుకోవాలని తెలిపారు.సాగునీటి చెరువులు, రహదారులు, కుంటలు, ఇతర అభివృద్ధి పనుల కోసం గతంలో భూసేకరణ చేసిన భూములకు సంబంధించిన సర్వే నంబర్లలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.రీసర్వే ప్రక్రియలో ఎలాంటి సమస్యలు పెండింగ్‌లో ఉండకుండా అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు.రీసర్వేలో ఏ అధికారి అయినా అక్రమాలకు, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, సస్పెన్షన్‌తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మంత్రి హెచ్చరించారు. ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా, రీసర్వే ప్రక్రియను నాణ్యతతో, పారదర్శకంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.రెండో విడత ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి దాదాపు 2 లక్షల ఇళ్ల నిర్మాణ ప్రక్రియ ఇప్పటికే 4-5 నెలలు దాటిందని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. మొదటి విడత నుంచి సుమారు 60 వేల ఇళ్లు స్పిల్ ఓవర్ అయ్యాయని, మొత్తంగా 2.60 లక్షల ఇళ్లలో ఇప్పటివరకు 40,000 నుండి 50,000 వరకు మాత్రమే ఫైనలైజ్ అయ్యాయని మంత్రి అన్నారు. లబ్ధిదారుల జాబితాను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేసి, పనులను వేగవంతం చేయడానికి జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి ఆదేశించారు.కేంద్ర ప్రభుత్వం 2 లక్షల ఇళ్లకు అనుమతులు ఇచ్చిందని, అయితే జాబ్ కార్డ్‌ల అప్‌లోడ్ ప్రక్రియ మందకొడిగా సాగుతోందని మంత్రి అన్నారు. జాబ్ కార్డ్‌ల అప్‌లోడ్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. వారంలోగా ఎంపిడిఓ లకు తగిన సూచన లిచ్చి ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. వివిధ జిల్లాల్లో అరకొరగా ఉన్న రెండు పడక గదుల ఇళ్లను ఈ నెలాఖరు కల్లా ఏ స్థాయిలో ఉన్నా లబ్ధిదారులకు అందజేయాలని మంత్రి అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ, జిల్లాలో సర్వే ప్రక్రియ వేగంగా జరుగుతోందని,ఇప్పటివరకు 18 రెవెన్యూ గ్రామాల్లో షేప్ ఫైల్స్ పూర్తి కాగా, 23,519 ఎల్‌పిఎంల పరిధిలోని 31,399 ఎకరాలకు నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం 14 గ్రామాల్లో సర్వే పనులు కొనసాగుతున్నాయన్నారు.సర్వే సందర్భంగా విస్తీర్ణం తగ్గినా లేదా పెరిగినా, అక్కడ కూర్చుని ప్రాపర్ రెవెన్యూ విచారణ పూర్తి చేసి సరైన నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. సివిల్ కోర్టు కేసులు లేదా తీవ్ర వివాదాలు ఉంటే తప్ప, మిగిలిన భూ సమస్యలన్నింటినీ పరిష్కార చర్యలు చేపడుతున్నట్లు అన్నారు. భూ సర్వే వేగంగా, పారదర్శకంగా జరిగేలా చూడటానికి సర్వేకు ముందే గ్రామంలో రైతులకు జెండాలు పంపిణీ చేస్తున్నామని,రైతులు తమ భూమి సరిహద్దుల్లో జెండాలను పాతడం వల్ల పొరుగు రైతులతో ముందే అవగాహన కుదిరి, చిన్న చిన్న వివాదాలు అక్కడికక్కడే పరిష్కారమవుతున్నాయనీ తెలిపారు. ఎల్ఆర్‌యుపి సమయం నాటి వ్యత్యాసాలు, సక్సెస్షన్ (వారసత్వ) కేసులు, పాత సాదా బైనామాలు, రికార్డుల్లో లోపాలపై ప్రత్యేక దృష్టి సారించి రెవెన్యూ ఆర్డర్ల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిర్ణీత సమయంలో లక్ష్యం మేరకు రిసర్వే ప్రక్రియ పూర్తికి చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాజేందర్,అధికారులు,తదితరులు,పాల్గొన్నారు.

పట్టు పురుగుల పెంపకం లో రైతులకు అవగాహన సదస్సు

---మల్బరి సాగు పట్టు పురుగుల పెంపకంతో రైతులకు అధిక ఆదాయం: శాస్త్రవేత్తలు

ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి) నవంబర్: 11: వైరా మండలంలోని రెబ్బవరం గ్రామంలో మల్బరి పంట సాగు మరియు పట్టు పురుగుల పెంపకం పై రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో రైతు అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రాంతీయ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై శాస్త్రీయ పద్ధతులపై మార్గదర్శకత్వం పొందారు. సదస్సులో శాస్త్రవేత్త భవిత, తిప్పమ్ రెడ్డి మాట్లాడుతూ, మల్బరి పంటను శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేసి పట్టు పురుగుల పెంపకం చేపడితే తక్కువ వ్యయంతో అధిక ఆదాయం పొందే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా పట్టు పరిశ్రమ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. మరో శాస్త్రవేత్త డాక్టర్ రాఘవేంద్ర మాట్లాడుతూ, పట్టు పురుగుల పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, గృహాల పరిశుభ్రత, ఉష్ణోగ్రత--ఆర్ద్రత నియంత్రణ, సమయానికి ఆహారం అందించడం వంటి అంశాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. పట్టు పురుగుల్లో సాధారణంగా కనిపించే రోగాలు, వాటి లక్షణాలు మరియు నివారణ చర్యలపై కూడా శాస్త్రవేత్తలు వివరించారు. తెలంగాణ రాష్ట్ర పట్టు పరిశ్రమ అదనపు సంచాలకులు లత మాట్లాడుతూ, మల్బరి తోటల సమగ్ర నిర్వహణ, ఎరువుల వినియోగం, నీటి పారుదల, ఆకుల నాణ్యత మెరుగుదల వంటి అంశాలపై రైతులకు సూచనలు ఇచ్చారు. అలాగే పట్టు పురుగుల పెంపకం విధానం, సరైన సమయంలో పట్టు గుళ్ళ తీత మరియు మార్కెటింగ్ పద్ధతులపై రైతులకు ఉపయోగకరమైన మార్గదర్శకత్వం అందించారు. ఖమ్మం పట్టు పరిశ్రమ అదనపు సంచాలకులు అనసూయ మాట్లాడుతూ, మల్బరి సాగు మరియు పట్టు పురుగుల పెంపకాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు



చేస్తున్న వివిధ పథకాలు, రాయితీలు, సబ్సిడీ అవకాశాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి ఖమ్మం జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం.వి. మధుసూదన్ మాట్లాడుతూ, కొత్తగా పట్టు పరిశ్రమలోకి రావాలనుకునే రైతులు ప్రభుత్వ సహాయాన్ని వినియోగించుకొని ఆదాయం పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెబ్బవరం రైతుల భూసార మరియు మల్బరీ ఆకులను పరీక్ష నిమిత్తం సేకరించి ల్యాబ్ లో పరీక్షల నిమిత్తం తీసుకువెళ్ళినారు. ఈ కార్యక్రమం తరువాత రెబ్బవరం గ్రామములోని పట్టు రైతుల భూసార మరియు మల్బరీ ఆకులను పరీక్ష నిమిత్తం సేకరించి ల్యాబ్ లో పరీక్షల నిమిత్తం తీసుకువెళ్ళినారు. ఈ కార్యక్రమంలో సహాయ పట్టు పరిశ్రమ అధికారులు కామేశ్వరరావు, దేవరాజు తదితరులు పాల్గొని రైతులకు సాంకేతిక సలహాలు అందించడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేశారు.

అక్రమ ఇసుక రవాణాపై టాస్క్‌ఫోర్స్ దాడులు

రెండు ఇసుక లారీలు సీజ్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఆధ్వర్యంలో తల్లాడ పోలీసులు బుధవారం రాత్రి తల్లాడ మండలం రామానుజవరం గ్రామంలో దాడులు నిర్వహించి, ఎలాంటి చట్టబద్ధమైన అనుమతులు లేకుండా సుమారు రూ.60,000 విలువ చేసే ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు లారీలను పట్టుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా, మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు.నిందితుల వివరాలు సోరివి నరేష్ 38, చిమ్మిర్యాల గ్రామం,నారాయణపురం మండలం, యాదాద్రి జిల్లా.లారీ నంబర్ ఽ+30ూా2347 యజమాని డ్రైవర్.యెట్లి నవీన్ 33,శివనేగూడెం గ్రామం,చిట్యాల మండలం,నల్గొండ జిల్లా. లారీ నంబర్ ూ30ూా2345 డ్రైవర్.పరారీలో ఉన్న వ్యక్తి వివరాలు అరుట్ల రాజు (40), చౌటుప్పల్ గ్రామం, మండలం, యాదాద్రి జిల్లా.లారీ నంబర్ ూ30ూా2345 యజమాని.స్వాధీనం చేసుకున్న వాహనాలు ఽ+30ూా2347 నంబరు గల ఇసుక లోడ్ లారీ. ూ30ూా2345 నంబరు గల ఇసుక లోడ్ లారీ.

లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలు కట్టుదిట్టంగా పాటించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

---లేఔట్ అనుమతికి అప్రోచ్ రోడ్డు తప్పనిసరి

---వాటర్ బాడీస్ ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్‌లలో ఎటువంటి అనుమతులు ఇవ్వవద్దు

---జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి) నవంబర్: 11 లేఔట్ అనుమతుల జారీలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి లేఔట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పాల్గొని, పెండింగ్‌లో ఉన్న లేఔట్ అనుమతులపై సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, ఎన్‌పిడిసిఎల్, టౌన్ ప్లానింగ్, తదితర లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి లేఔట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి రిమార్క్స్, అభ్యంతరాలు, ఎన్ఓసీల స్థితిగతులను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ లేఔట్ కమిటీ ఆమోదం పొందిన వెంటనే సంబంధిత ఆన్లైన్ మంజూరు ప్రక్రియను మూడు రోజుల్లోగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. లేఔట్ అనుమతులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో తప్పనిసరిగా పరిశీలన, సంయుక్త తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిపాదిత లేఔట్ భూమి చెరువులు, నీటి వనరులు, ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో ఉందా లేదా క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఇరిగేషన్, ఎన్‌పిడిసిఎల్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ తదితర సంబంధిత శాఖలు తమ పరిధిలోని అంశాలను





పరిశీలించి అవసరమైన ఎన్ఓసీలు, నివేదికలను సకాలంలో అందించాలని ఆదేశించారు.

లేఔట్ కు అప్రోచ్ రోడ్డు, అంతర్గత రోడ్లు ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన మేర భూమి లేఔట్‌లో కేటాయింపులు జరిగేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు.

లేఔట్‌లో స్ట్రీట్ లైట్స్, సీవరేజ్ వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా తప్పనిసరిగా ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. లేఔట్ ప్రాంతం నీటి వనరులు, నీటి ప్రవాహాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలని, ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు జారీ చేయరాదని స్పష్టం చేశారు.

లేఔట్ ప్రాంతంలో గతంలో ఏమైనా నీటి వనరులు, నీటి ప్రవాహ మార్గాలు ఉన్నాయా అనే అంశాన్ని సంబంధిత అధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. లేఔట్ ఆమోద ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, నిబంధనలకు లోబడి మాత్రమే అనుమతులు జారీ చేయాలని తెలిపారు.

అనుమతులు మంజూరు చేసిన అనంతరం కూడా వాటిలో పేర్కొన్న నిబంధనలను లేఔట్ అభివృద్ధి సమయంలో పాటిస్తున్నారా లేదా అనే అంశంపై అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి లేఔట్ దరఖాస్తుకు సంబంధించి సంబంధిత శాఖల నివేదికలకు స్పష్టమైన కాలపరిమితి విధించి, నిర్ణీత సమయంలో నివేదికలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కమిటీలో 23 లే ఔట్ లకు సంబంధించి దరఖాస్తులను పరిశీలించారు.

ఈ సమావేశంలో పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, ఎస్డీసీ సదానందం, డిటిసిపివో వసుంధర, సిపిఓ రాజ్ కుమార్, జేపీఓ శ్రీనివాస రావు, మునిసిపల్ కార్పొరేషన్ ఏసిపి ప్రసాద్, రెవెన్యూ, ఇరిగేషన్, ఎన్‌పిడిసిఎల్, టౌన్ ప్లానింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వన సమారాధన ఏర్పాట్లను పరిశీలించిన మున్నురుకాపు సంఘం నేతలు

--ఈ నెల 15న ఖమ్మంలో ఘనంగా వన సమారాధన -- పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపు

ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి) నవంబర్: 11 మున్నూరు కాపు బంధువులందర్ని ఓకే వేదిక మీదకు తీసుకొచ్చి ఐక్యత,ఆత్మీయత,అనుబంధాలను మరింత బలోపేతం చేయడానికే వన సమారాధనను నిర్వహిస్తున్నట్లు అసంఘం నేతలు పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని చెరుకూరి వారి తోటలో ఈ నెల 15వ తేదీన మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న వన సమారాధన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బుధవారం సాయంత్రం సంఘం పెద్దలు, ప్రముఖులు, నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వహించే ప్రాంగణం, వేదిక ఏర్పాటు, భోజన వసతి, తాగునీరు, పార్కింగ్ తదితర ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.అనంతరం సంఘం పెద్దలు మాట్లాడుతూ... మున్నూరు కాపు బంధువులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఐక్యత, ఆత్మీయత, అనుబంధాలను మరింత బలోపేతం చేయడమే వన సమారాధన ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కేవలం వనభోజనాలకే పరిమితం చేయకుండా, సమాజ ఐక్యతకు, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.మున్నూరు కాపు సమాజం విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని, భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 15న నిర్వహించనున్న వన సమారాధనకు ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి మున్నూరు కాపు కుల బాంధవులు, మహిళలు, యువత, విద్యార్థులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంఘం నాయకులు, కార్యకర్తలు





సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ జిల్లా గౌరవాధ్యక్షులు కొత్త సీతారాములు మాజీ అధ్యక్షులు పార నాగేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి పసుపులేటి దేవేందర్ గౌరవ సలహాదారులు మెంతుల శ్రీశైలం తాళ్లూరు హనుమంతరావు పొదిల రవికుమార్ గీతా వెంకన్న జిల్లా యువజన సంఘం అధ్యక్షులు తోట రమేష్ పట్టణ ఉపాధ్యక్షులు పార ఉదయ్ జిల్లా కోశాధికారి మదూరి పూర్ణ పట్టణ అధ్యక్షులు కావేరి సాయి జిల్లా ఉపాధ్యక్షులు ఆకుతోట శేఖర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

న్యాయ అవగాహన ర్యాలీని ప్రారంభించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీ ఎం. నాగరాజు





ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి) నవంబర్: 11
ఖమ్మం: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఖమ్మం ఆధ్వర్యంలో న్యాయ సేవల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా న్యాయ అవగాహన ర్యాలీ మరియు న్యాయ సేవల ప్రదర్శనను నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీ ఎం. నాగరాజు జెండా ఊపి న్యాయ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో న్యాయాధికారులు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

అనంతరం ఖమ్మంలోని న్యాయ సేవా సదన్ భవనంలో ఏర్పాటు చేసిన న్యాయ సేవల ప్రదర్శనను చైర్మన్ శ్రీ ఎం. నాగరాజు ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (ఛీూూూూ) అమలు చేస్తున్న వివిధ పథకాలు, ఉచిత న్యాయ సహాయం, న్యాయ సేవలకు సంబంధించిన సమాచార పుస్తకాలు, కరపత్రాలను ప్రజలు మరియు కక్షిదారుల అవగాహన కోసం అందుబాటులో ఉంచారు.

ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. దేవి మానస మాట్లాడుతూ, ఆర్థిక లేదా సామాజిక పరిస్థితుల కారణంగా ఏ ఒక్కరూ న్యాయ సహాయానికి దూరం కాకూడదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచిత న్యాయ సహాయం అందించడమే న్యాయ సేవాధికార సంస్థల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు న్యాయ సేవాధికార సంస్థల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వై. రమేష్ న్యాయాధికారులు, న్యాయవాదులు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్యు వాలంటీర్లు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

15 ఏళ్ల నిరీక్షణకు ఇందిరమ్మ ఇల్లు

సొంతింటి కల నెరవేరింది అంటూ ఎమ్మెల్యే దంపతుల తో బబాగోద్వనీ వ్యక్తపరచిన దంపతులు



కల్లూరు నవంబర్ 11 ప్రజా జ్యోతి కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రామనగర్ లో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారుల గృహ ప్రవేశ కార్యక్రమానికి స్వార్థపరి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో మాట్లాడి గత అనుభవాలను ఎదుర్కొన్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు యమునా ఏడుకొండలు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా గడ్డి ఇంట్లో నివసిస్తూ అనేక ఇబ్బందులు పడ్డామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కావడంతో మా సొంత ఇంటి కల నెరవేరింది అని ఆనందం వ్యక్తం చేశారు. తమ సొంత ఇంటి నిర్మాణం జరగడంలో సహాయ సహకారాలు అందించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మట్టా దంపతులకు కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ కౌన్సిలర్లు కృష్ణ శెట్టి లక్ష్మి, ఉబ్బన రాంబాబు, గుండ్ల పుల్లారావు, యాస నాగమణి శ్రీకాంత్, తహసిల్దార్ బ్రహ్మేశ్వర రావు మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి నాగరాజు యాదవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి సీతా చందర్రావు, ఏనుగు సత్యంబాబు, మాజీ ఏఎంసి భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కాటేపల్లి కిరణ్, కుంచాల గురవయ్య, వీరయ్య, తిరుపతి బిక్షం మాడిశెట్టి వెంకటేష్, బుర్రి వీరయ్య, బి. కృష్ణయ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఒకే సమయంలో రెండు రాష్ట్రాల సమ్మిట్‌లు

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల మధ్య పారిశ్రామిక , పెట్టుబడుల సాధనలో సరికొత్త పోటీ వాతావరణం నెలకొంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు దాదాపు ఒకే సమయంలో మెగా పెట్టుబడుల సదస్సులు నిర్వహిస్తున్నాయి. తెలంగాణలోని రేవంత్ రెడ్డి సర్కారు హైదరాబాద్ వేదికగా నవంబర్ 12 నుంచి 14 వరకు మూడు రోజుల పాటు భారత్ సమ్మిట్ నిర్వహిస్తుండగా.. అటు ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నం వేదికగా ప్రతిష్టాత్మక 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ను నిర్వహిస్తోంది. రెండు రాష్ట్రాల సదస్సుల పేర్లు, వేదికలు వేరైనా.. వాటి అంతిమ లక్ష్యం మాత్రం ప్రపంచ పారిశ్రామిక దిగ్గజాలను ఆకర్షించి, వేల కోట్ల రూపాయల పెట్టుబడులను ఒడిసిపట్టడమే.ఒకే సమయంలో రెండు భారీ సమ్మిట్‌లు జరగనుండటంతో సహజంగానే కార్పొరేట్ వర్గాల్లో, మీడియాలో పోలికలు మొదలయ్యాయి. ఏ సమ్మిట్‌కు ఎలాంటి గ్లోబల్ దిగ్గజాలు హాజరవుతున్నారు? ఏ రాష్ట్రానికి ఎన్ని లక్షల కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలు కుదురుతున్నాయి? అన్న విషయాలపై అంచనాలు సాగుతున్నాయి. హైదరాబాద్ సమ్మిట్‌కు అంతర్జాతీయ ప్రతినిధులతో పాటు జాతీయ స్థాయి కార్పొరేట్ నెట్‌వర్క్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఆహ్వానిస్తుండగా.. విశాఖ సదస్సుకు 59 దేశాల ప్రతినిధులు, 15 మంది విదేశీ మంత్రులు, భారత ఉపరాష్ట్రపతి, కేంద్ర వాణిజ్య మంత్రితో పాటు సుమారు 1,250 మందికి పైగా ప్రముఖులను రప్పించేలా ఏపీ